క్లుప్తంగా

వృద్ధురాలికి ఆర్థికసాయం


వృద్ధురాలికి ఆర్థికసాయం చేస్తున్న షాకీర్

ఒంగోలు టౌన్: నిరుపేద వృద్ధురాలికి ఇక్రా ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆర్థికసాయం అందించింది. ఒంగోలులోని బిలాల్‌నగర్‌కు చెందిన ఆమె.. కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతోంది. చికిత్స చేయించుకునేందుకు ఆర్థిక స్థోమత లేక ఇబ్బంది పడుతోంది. ఈ విషయాన్ని ట్రస్ట్ దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించిన ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ షాకీర్.. బిలాల్‌నగర్‌లోని ట్రస్ట్ కార్యాలయంలో శుక్రవారం ఐదు వేల రూపాయల నగదు సహాయాన్ని దాత యాస్మిన్ ద్వారా ఆమెకు అందజేశారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చీమకుర్తి: చీమకుర్తి పట్టణంలో శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పవర్ ఆఫీస్ ఏఈ శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పవర్ ఆఫీస్‌లో ట్రాన్స్‌ఫార్మర్లకు మరమ్మతుల కారణంగా చీమకుర్తి బస్టాండ్‌తో పాటు గాంధీనగర్, సూర్యనగర్, నెహ్రూనగర్, చినరాస్త రోడ్డు, అంబేడ్కర్‌నగర్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు వివరించారు.

ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి

- సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు

మద్దిపాడు: వైఎస్సార్ సీపీ తూర్పురాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు కోరారు. శుక్రవారం మండలంలోని లింగంగుంట, పెదకొత్తపల్లి, సీతారాంపురం, నందిపాడు, బసవన్నపాలెం, మద్దిపాడు, వెల్లంపల్లి, కొలచనకోట, మల్లవరం, తెల్లబాడు, దొడ్డవరం, అన్నంగి, బూరేపల్లి పునరావాసకాలనీ, కీర్తిపాడు, గాజులపాలెం, రాచవారిపాలెం, గుండ్లాపల్లి గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఓటర్లతో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తూర్పురాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డిని వైఎస్సార్ సీపీ తరఫున బరిలో నిలిపారన్నారు. ఉపాధ్యాయులు, పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి వీరు ద్వారా తోడ్పాటు అందిస్తారని తెలిపారు. అందరూ వీరిని బలపరచాల్సిన అవసరం ఉందన్నారు. వీరికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి గ్రామంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులను కలిసి వారి ఓటును తమ పార్టీ అభ్యర్థులకు వేయాలని ఎమ్మెల్యే కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో 6 లక్షలకుపైగా యువతకు ఉద్యోగాలు కల్పించారని గుర్తుచేశారు. ఉపాధ్యాయులకు సైతం గత ప్రభుత్వంలో ఉన్న బకాయిలు తీరుస్తున్నారని, అటువంటి క్రమంలో ప్రతి ఉపాధ్యాయుడు తమ అమూల్యమైన ఓటును వైఎస్సార్ సీపీ అభ్యర్థులకు వేయాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మండవ అప్పారావు, సీనియర్ నాయకులు గట్టినేని అయ్యన్న, మోరబోయిన సంజీవరావు, జిల్లా పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు నర్రా సురేష్‌బాబు, సోషల్ వెల్ఫేర్ డైరెక్టర్ నారా విజయలక్ష్మి, పొగాకు బోర్డు వైస్ చైర్మన్ మద్దా లక్ష్మీనారాయణ, మండల జేసీఎస్ ఇన్‌చార్జి బత్తుల శ్రీనివాసరావు, దొడ్డవరం మాజీ ఎంపీటీసీ ఉన్నం ప్రశీద, పోతినేని శ్రీనివాసరావు, షేక్ బాబు, జనార్దన్, సన్నపురెడ్డి రమణమ్మ, వెల్లంపల్లి మాజీ సర్పంచ్ జయమ్మ, బత్తుల ప్రసన్నకుమార్, రాయపాటి రమేష్, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు, వైఎస్సార్ సీపీ నాయకులు


అమ్మనబ్రోలులో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు


ఉప్పుగుండూరులో ప్రచారం చేస్తున్న నాయకులు

నాగులుప్పలపాడు మండలంలో ప్రచారం...

నాగులుప్పలపాడు: ఎమ్మెల్సీ ఎన్నికల్లో తూర్పురాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయుల అభ్యర్థులుగా వైఎస్సార్ సీపీ తరఫున పోటీచేస్తున్న పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డిలకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మండలంలోని అమ్మనబ్రోలు, ఉప్పుగుండూరులో వైఎస్సార్ సీపీ నాయకులు శుక్రవారం ప్రచారం నిర్వహించారు. కాట్రగడ్డ శ్రీనివాసరావు, మాదాసు రాంబాబు, సర్పంచ్ దేవరకొండ జయమ్మ, కొలకలూరి విజయ్‌కుమార్, ఉన్నం శ్రీనివాసరావు, బత్తుల కొండయ్య, పెంట్యాల శ్రీను, కందుల డానియేలు, పాదర్తి శివ, కరిముల్లా, పాలపర్తి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

బాలినేనికి కృతజ్ఞతలు తెలిపిన మారెడ్డి


బాలినేనిని సన్మానిస్తున్న మారెడ్డి

ఒంగోలు రూరల్: వైఎస్సార్ సీపీ రైతు విభాగం పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాల రీజినల్ కో ఆర్డినేటర్‌గా నియమితులైన పొగాకు బోర్డు సభ్యుడు మారెడ్డి సుబ్బారెడ్డి శుక్రవారం ఉదయం ఆ పార్టీ రీజినల్ కో ఆర్డినేటర్, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి సన్మానించారు.

నాడు-నేడు పనులను పరిశీలించిన ఎంఈవో

ఒంగోలు రూరల్: మండలంలోని గ్రామాల్లో జరుగుతున్న నాడు-నేడు పనులను ఒంగోలు మండల విద్యాశాఖాధికారి కిషోర్‌బాబు శుక్రవారం పరిశీలించారు. త్రోవగుంట, కరవది మండల పాఠశాలలు, దేవరంపాడు మండల పాఠశాల, గుండాయపాలెం యూపీ స్కూళ్లను పరిశీలించారు. త్రోవగుంట హెచ్‌ఎం బ్రహ్మయ్య, కరవది హెచ్‌ఎం పద్మావతి, గుండాయపాలెం హెచ్‌ఎం రామారావులకు నాడు-నేడు పనులపై సలహాలు, సూచనలు చేశారు.

శివాలయంలో ఉత్తర ద్వార బంధం ప్రతిష్ఠ

ఒంగోలు టౌన్: స్థానిక రంగారాయుడు చెరువు సమీపంలో కుర్తాళం పీఠాధిపతి నిర్వహణలో ఉన్న భువనేశ్వరి పశుపతి ఈశ్వరాలయంలో తూర్పు ఉత్తర ద్వార బంధం ప్రతిష్ఠ మహోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సిద్దేశ్వరీ పీఠాధిపతులు జగద్గురు భారతీ మహాస్వామి, రమ్య మాతాజీ సిద్దేశ్వరి పీఠాధిపతి ఆస్థాన సిద్ధాంతి రాచోలు రమేష్ పర్యవేక్షణలో ఆలయ నిర్మాణంలో భాగంగా ద్వారబంధాన్ని ప్రతిష్ఠించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఒంగోలు బ్రాహ్మణ సేవా సమితి ఉపాధ్యక్షుడు మహంకాళి వెంకటశేషయ్య, కార్యదర్శి భీమ శంకర్‌శాస్త్రి, కార్యవర్గ సభ్యులు మద్దులూరి హరిప్రేమనాథ్, మైనంపాటి సాయికుమార్, శనగపు శివకుమార్, ఆలయ మేనేజర్ నాగేశ్వరరావు పర్యవేక్షణలో నిర్వహించిన ఈ మహోత్సవంలో అర్చక స్వాములు రాము శర్మ, సుబ్రహ్మణ్యం, డాక్టర్ శ్రీధర్ దంపతులు పాల్గొన్నారు.

ఆంధ్రకేసరి విద్యా కేంద్రం (AKVK) 43వ వార్షికోత్సవ ఆహ్వానము
తేది: 11-3-2023 శనివారం. సమయం: ఉదయం 10.30 నిమిషములకు
స్థలము: దీనదయాళ్ సభా మండపం (AKVK జూనియర్ కళాశాల ప్రాంగణము)
ముఖ్య అతిథులు
వి.వి. లక్ష్మీనారాయణ గారు, (J.D), IPS
Retd. Addl. DGP, (Maharashtra)
డాక్టర్ లక్కిరెడ్డి సునీల్‌కుమార్ రెడ్డి గారు
MBBS, DCH,PALS, NALS., సాయి వీణ తల్లి పిల్లల హాస్పిటల్
మండవ నాగేశ్వరరావు - అధ్యక్షులు
పల్లాపు వెంకటరామయ్య - కార్యదర్శి
కోలగట్ల వెంకటేశ్వర రెడ్డి - ప్రిన్సిపాల్
AKVK
జూనియర్, డిగ్రీ & బి.ఇడి. కళాశాల

రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలి

- ఉన్నత విద్యావంతులకు జెడ్పీటీసీ సభ్యుడు వేమా శ్రీనివాసరావు పిలుపు

చీమకుర్తి: రాష్ట్ర పునర్నిర్మాణంలో ఉన్నత విద్యావంతులు భాగస్వాములు కావాలని జెడ్పీటీసీ సభ్యుడు వేమా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం చీమకుర్తిలోని జెడ్పీటీసీ కార్యాలయంలో వైఎస్సార్ సీపీ నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటి వరకు 6 లక్షల మందికి వలంటీర్లుగా, 2 లక్షల మందికిపైగా సచివాలయ ఉద్యోగులకు ఉద్యోగాలిచ్చి లక్షలాది మంది ఉన్నత విద్యావంతులను ఆదుకున్నారని గుర్తు చేశారు. ఈ నెల 13న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ తరఫున పట్టభద్రుల నియోజకవర్గ అభ్యర్థిగా పోటీచేస్తున్న పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పీ చంద్రశేఖరరెడ్డిని మంచి మెజార్టీతో గెలిపించాలని మీడియా ద్వారా ఉన్నత విద్యావంతులు, ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. మీడియా సమావేశంలో వైఎస్సార్ సీపీ నాయకులు పేరం శ్రీనివాసరావు, పిల్లి కోటేశ్వరరావు, దూపాటి సత్యం, పాలడుగు సుబ్బారావు, కూడలి మాలకొండయ్య, స్థానికులు పాల్గొన్నారు.


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యుడు వేమా శ్రీనివాసరావు


కేవీ పాలెంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, నాయకులు

గ్రామాల్లో విస్తృత ప్రచారం...

వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ సభ్యుడు వేమా శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ జ్యేష్ఠ శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యుడు చిన్నపురెడ్డి వెంకటరెడ్డి, స్థానిక నాయకులు శుక్రవారం కూనంనేనివారిపాలెం, గోనుగుంట, రామచంద్రాపురం సచివాలయాల పరిధిలోని ఓటర్లను కలిసి ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా పోటీచేస్తున్న పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, పీ చంద్రశేఖరరెడ్డిని గెలిపించాలని కరపత్రాలు పంపిణీ చేశారు.

జగనన్న కాలనీల్లో గృహాలు పూర్తి చేయండి

- హౌసింగ్ పీడీ బాలచెన్నయ్య


గృహాలను పరిశీలిస్తున్న పీడీ బాలచెన్నయ్య

ఒంగోలు రూరల్: మండలంలోని గుండాయపాలెం గ్రామాన్ని హౌసింగ్ పీడీ బాలచెన్నయ్య శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జగనన్న కాలనీలు ఏర్పాటు చేసిందన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న ఆర్థిక సాయంతో వెంటనే గృహాలు నిర్మించుకోవాలని పీడీ ఆదేశించారు. కార్యక్రమంలో హౌసింగ్ డీఈ నారాయణరెడ్డి, ఏఈ పృథ్వీ, ఒంగోలు ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి ఆశీర్వాదం, లబ్ధిదారులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలపై అప్రమత్తంగా ఉండండి

చీమకుర్తి: మాదక ద్రవ్యాల వినియోగంపై అప్రమత్తంగా ఉండాలని సంతనూతలపాడు ఎస్సై బీ శ్రీకాంత్ విద్యార్థులకు సూచించారు. మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే అనర్థాల గురించి శుక్రవారం సంతనూతలపాడు గురుకుల బాలుర పాఠశాలలో అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాలకు అలవాటుపడిన వారి జీవితాలు చిన్నాభిన్నమవుతాయని, వాటికి దూరంగా ఉండాలని కోరారు.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
మడనూరు బ్రాంచి, కొత్తపట్నం మండలం, ప్రకాశం జిల్లా-523280.
ఎ.పి. ఫోన్: 08592-279236, మొబైల్: 6304906656

డిమాండ్ నోటీసు

ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం నోటీసు.
సెక్యూరిటీ ఇంటరెస్ట్ కల్పిస్తూ వివిధ ఆస్తులపై ఋణసహాయం ద్వారా ఋణగ్రహీతలు: 1) శ్రీ దామతోటి ఆంజనేయులు, తండ్రి: దామతోటి జాలయ్య (లేటు) హెచ్.నెం.6-3, అంబేద్కర్ నగర్, మడనూరు గ్రామము పోస్ట్, కొత్తపట్నం మండలం, ప్రకాశం జిల్లా, ఎపి-523280. హామీదారులు: 1) శెట్టి జాలారావు, తండ్రి: తిరుపాల్, హెచ్.నెం.63-113, అంబేద్కర్ నగర్, మడనూరు గ్రామము, కొత్తపట్నం మండలం, ప్రకాశం జిల్లా, ఎపి-523280. వారు వివిధ రకాల లోన్‌ల నిమిత్తం మొత్తం రూ.2,45,000/- (అక్షరాల రెండు లక్షల నలభైఐదు వేల రూపాయలు మాత్రమే) మంజూరు చేయబడినవి. బ్యాంక్ పేరున సెక్యూరిటీ ఇంటరెస్ట్ కల్పిస్తూ, టైటిల్ డీడ్స్ డిపాజిట్ చేయడం ద్వారా మీచే తనఖా పెట్టబడిన ఆస్తుల వివరాలు దిగువ తెలుపబడినవి. మీరు మా మడనూరు బ్రాంచి వద్ద బకాయి ఉన్న ఋణాన్ని చెల్లించడంలో విఫలమైనందున, రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాచే జారీచేయబడిన మార్గదర్శక సూత్రాల ప్రకారం మీ ఖాతాను ది.29.01.2021 న నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడినవి. బ్యాంకుకు బకాయిమొత్తం రూ.2,35,015.90/- (అక్షరాల రెండు లక్షల ముప్పై ఐదు వేల పదిహేను రూపాయలు మరియు తొంభై పైసలు మాత్రమే) (ఇది ఈ నోటీసు తేదీలో చెల్లించాల్సిన అసలైన మరియు వడ్డీని సూచిస్తుంది) మరియు వడ్డీ ఋణమొత్తాన్ని తిరిగి చెల్లించమని మిమ్మల్ని కోరుతూ ది.07-11-2022న డిమాండ్ నోటీసు జారీచేయడమైనది.
రిజిస్టర్ ఎడి తో పంపిన ఈ నోటీసులు బట్వాడా కాకుండా తిరిగివచ్చిన కారణంగా ఈ పేపరు ప్రకటన ప్రచురించడమైనది. పైన తెలిపిన వ్యక్తులైన మీరు, ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా నోటీసులోని నిబంధనల ప్రకారం పైన తెలిపిన విధంగా మీరు చెల్లించవలసిన బకాయి మొత్తములను భవిష్యత్ వడ్డీ మరియు ఇతర ఖర్చులు, వ్యయాలతో పాటు తిరిగి చెల్లించడంలో విఫలమైతే చట్టంలోని సెక్షన్ 13(4) మరియు సదరు చట్టంలోని వర్తించే ఏవేని ఇతర నిబంధనల క్రింద వివరించిన అన్ని లేదా ఏదేని హక్కులకు బ్యాంకు వినియోగించుకుంటుంది. చట్టంలోని ఏవేని ఇతర చర్యలు లేదా చట్టపరమైన ప్రొసీడింగ్స్ చేపట్టుటకు బ్యాంకుకుగల హక్కుకు ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసును జారీచేయడమైనది.
స్థిరాస్థి వివరములు
ఆంధ్రప్రదేశ్-523280, ప్రకాశం జిల్లా రిజిస్ట్రేషన్, ఒంగోలు సబ్ రిజిస్ట్రేషన్, కొత్తపట్నం మండలం, మడనూరు గ్రామము, హరిజనవాడ (అంబేద్కర్ కాలనీ) సర్వే నెం.550/1 నందు శ్రీ దామతోటి ఆంజనేయులు పేరునగల ఇంటి ఆస్తికి సంబంధించిన యావత్తు. దీనికి హద్దులు: తూర్పు: శెట్టి జాలారావు యొక్క స్థలము-50 అ॥; దక్షిణం: శెట్టి జాలారావు యొక్క స్థలము-50 అ॥; పడమర: శెట్టి జాలారావు యొక్క స్థలము-50 అ॥; ఉత్తరం: రోడ్డు 50 అ॥.
తేది: 10-03-2023, ప్రదేశము: మడనూరు సం/- అధీకృత అధికారి, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
మడనూరు బ్రాంచి, కొత్తపట్నం మండలం, ప్రకాశం జిల్లా-523280.
ఎ.పి. ఫోన్: 08592-279236, మొబైల్: 6304906656

SARFAESI రూల్ [రూల్ 8(1)] క్రింద స్వాధీనతా ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఒంగోలు శాఖ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) మరియు సెక్షన్ 13(12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఋణగ్రహీత : శ్రీ బత్తుల రాము, తండ్రి: చిన కోటయ్య, నివాసం: అంబేద్కర్ కాలనీ, మడనూరు గ్రామము, కొత్తపట్నం మండలం, ప్రకాశం జిల్లా-523280 వారు మొత్తం బకాయిసొమ్ము రూ.1,83,687.21/- (అక్షరాల ఒక లక్ష ఎనభైమూడు వేల ఆరు వందల ఎనభై ఏడు రూపాయలు మరియు ఇరవై ఒకటి పైసలు మాత్రమే) (ఇది 30-11-2022 నాటికి చెల్లించాల్సిన అసలైన మరియు వడ్డీని సూచిస్తుంది) + 30-11-2022 నుండి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా ది.30-11-2022న డిమాండ్ నోటీసు జారీచేయడమైనది.
బకాయిసొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీత, హామీదారు విఫలమైనందున, సదరు చట్టంలోని సెక్షన్ 13 (4)తో అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 నందలి రూలు 8 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు దిగువ పేర్కొన్న ఆస్తిని 07 మార్చి 2023న స్వాధీనత తీసుకోవడమైనదని ఋణగ్రహీతకు, హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.
సదరు ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదనీ, ఎటువంటి లావాదేవీలైనా రూ.1,83,687.21/- (అక్షరాల ఒక లక్ష ఎనభైమూడు వేల ఆరు వందల ఎనభై ఏడు రూపాయలు మరియు ఇరవై ఒకటి పైసలు మాత్రమే) (ఇది 30-11-2022 నాటికి చెల్లించాల్సిన అసలైన మరియు వడ్డీని సూచిస్తుంది) + 30-11-2022 నుండి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఛార్జీకి లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా ఋణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకానిని హెచ్చరించడమైనది. సదరు చట్టం 13వ విభాగం యొక్క ఉప విభాగం(8) నియమావళి ననుసరించి సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు తగిన సమయం లభిస్తుందని ఋణగ్రహీతలకు విన్నవించటమైనది.
స్థిరాస్థి యొక్క వివరములు
ఆంధ్రప్రదేశ్-523280, ప్రకాశం జిల్లా రిజిస్ట్రేషన్, ఒంగోలు సబ్ రిజిస్ట్రేషన్, కొత్తపట్నం మండలం, మడనూరు గ్రామము, సర్వే నెం.550/1 నందు శ్రీ బత్తుల రాము పేరునగల ఇంటి ఆస్తికి సంబంధించిన యావత్తు. దీనికి హద్దులు: తూర్పు: రోడ్డు; దక్షిణం: చల్లపల్లి చిన కొండయ్య యొక్క స్థలము; పడమర: పసుమర్తి శ్రీను యొక్క స్థలము; ఉత్తరం: దార్ల కొండయ్య యొక్క స్థలము.
తేది: 07-03-2023, ప్రదేశము: మడనూరు సం/- అధీకృత అధికారి, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

నులిపురుగుల నివారణకు చర్యలు


కరవదిలో మాట్లాడుతున్న ఒంగోలు ఎంఈవో కిషోర్‌బాబు


మద్దిపాడు: మాట్లాడుతున్న తహసీల్దార్ లక్ష్మీనారాయణ, డాక్టర్ ఆనందమోహన్

మద్దిపాడు: నులి పురుగుల నివారణకు గట్టి చర్యలు తీసుకుందామని పీహెచ్‌సీ డాక్టర్ ఆనందమోహన్, మండల తహసీల్దార్ లక్ష్మీనారాయణ అన్నారు. ఈ నెల 14వ తేదీ జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం మద్దిపాడు మండల పరిషత్ కార్యాలయంలో ఏఎన్‌ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, గ్రామ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారుల్లో నులిపురుగుల నివారణకు దేశవ్యాప్తంగా ఈ నెల 14వ తేదీ ప్రతి పాఠశాల, కళాశాలలో మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత ట్యాబ్లెట్లు వేయడం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాల్లోపు ఉన్న ప్రతి విద్యార్థికి ట్యాబ్లెట్లు వేయాలన్నారు. అందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని వీఆర్‌వోలకు తహసీల్దార్ సూచించారు. అదేరోజు చేతుల పరిశుభ్రత గురించి ప్రతి ఒక్కరికీ వివరిస్తూ భోజనానికి ముందు, టాయిలెట్ ఉపయోగించిన తర్వాత చేతులు శుభ్రం చేసుకోవాల్సిన ఆవశ్యకతను వివరించాలని తెలిపారు. ఈ నెల 14వ తేదీ మంగళవారం ప్రతి పాఠశాలలో విద్యార్థులతో విధిగా అల్బెండజోల్ మాత్రలు మింగించే బాధ్యతను అందరూ తీసుకోవాలన్నారు. ఎంఈఓ ఎంవీఆర్ ఆంజనేయులు మాట్లాడుతూ తప్పనిసరిగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ విషయమై శ్రద్ధ తీసుకుని ప్రతి ఒక్క విద్యార్థికి మాత్ర అందేలా చూసుకోవాలని కోరారు.

కొత్తపట్నంలో...

కొత్తపట్నం: ఈ నెల 14న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ పద్మజ పిలుపునిచ్చారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం నులిపురుగుల నివారణ మందుల పంపిణీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో పి.సుజాత అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో పద్మజ మాట్లాడుతూ సంవత్సరం నుంచి 19 సంవత్సరాల వయసు గల పిల్లలు, విద్యార్థులందరూ నులి పురుగుల నివారణ మాత్రలు వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అర్చన, ఎంఈవో అజయ్‌బాబు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అనూరాధ, ఎంఎల్‌హెచ్, సీహెచ్‌వోలు, సూపర్‌వైజర్లు, ఆశా వర్కర్లు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.


కొత్తపట్నంలో నులి పురుగుల నివారణ మందులు పంపిణీ చేస్తున్న అధికారులు

డీవార్మింగ్ డేని విజయవంతం చేయండి

ఒంగోలు రూరల్: ఈ నెల 14వ తేదీ నిర్వహించనున్న నేషనల్ డీ వార్మింగ్ డేని విజయవంతం చేయాలని ఒంగోలు ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి కోరారు. మండలంలోని కరవది గ్రామ సచివాలయంలో వైద్యారోగ్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ డి.కోటేశ్వరరావు అధ్యక్షతన కార్యదర్శి పూర్ణచంద్రరావు కన్వీనర్‌గా వ్యవహరించిన ఈ సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ అందరూ అంకితభావంతో డీవార్మింగ్ డేని విజయవంతం చేయాలని కోరారు. మండల విద్యాశాఖాధికారి కిషోర్‌బాబు మాట్లాడుతూ గతంలో ప్రభుత్వ పాఠశాలల వరకే డీవార్మింగ్ డే నిర్వహించడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు ప్రభుత్వ, ప్రభుత్వేతర, ప్రైవేటు పాఠశాలల్లోనూ ఆల్‌బెండజోల్ మాత్రలను విద్యార్థులకు పంపిణీ చేయాల్సిందిగా ఆదేశాలు ఉన్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో అన్ని పాఠశాలల్లో మాత్రల పంపిణీకి తగు చర్యలు తీసుకుంటున్నట్లు ఎంఈవో కిషోర్‌బాబు తెలిపారు. నులిపురుగుల దినోత్సవం నాడు అన్ని పాఠశాలలు తప్పనిసరిగా తెరిచి ఉంచాలని, మాత్రలు మింగించేందుకు తగు ఏర్పాట్లు చేయాలని ఆయా యాజమాన్యాలను ఆదేశించారు. అనంతరం మండల వైద్యాధికారిణి డాక్టర్ ఎస్.వాణి మాట్లాడుతూ నులి పురుగుల వలన చిన్నారుల్లో పోషక విలువలు తగ్గిపోతాయని, ఎదుగుదల ఆగిపోతుందని, ఫలితంగా రక్తహీనతతో పాటు తీవ్ర అనారోగ్యం కలుగుతుందని తెలిపారు.

బాలినేనిని కలిసిన బొట్ల


బాలినేనికి కృతజ్ఞతలు తెలియజేస్తున్న బొట్ల సుబ్బారావు

ఒంగోలు: వైఎస్సార్ సీపీ రీజినల్ కో ఆర్డినేటర్, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస రెడ్డిని వైఎస్సార్ సీపీ సాంస్కృతిక విభాగం జోనల్ ఇన్‌చార్జిగా నియమితులైన బొట్ల సుబ్బారావు శుక్రవారం సాయంత్రం ఒంగోలులోని బాలినేని నివాసంలో కలిసి ఘనంగా సత్కరించారు. తనను సాంస్కృతిక విభాగం జోనల్ (పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాల) ఇన్‌చార్జిగా నియమించేందుకు బాలినేని సహకారాన్ని మరువలేమన్నారు. 2024 ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని గెలిపించడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. అనంతరం పలువురు బీసీ సంఘాల నేతలు బొట్ల సుబ్బారావును ఘనంగా సత్కరించారు.

Union Bank of India
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
పూనూరు బ్రాంచ్, పూనూరు
ప్రకాశం జిల్లా, E Mail: ubin0804517@unionbankofindia.bank

ఇ-వేలం అమ్మకం ప్రకటన (స్థిరాస్తి అమ్మకం కొరకు)
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ వేలం అమ్మకం నోటీసు
ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ సాధారణ ప్రజానీకానికి మరియు "ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)"లకు ప్రత్యేకంగా తెలుపునది ఏమనగా, సెక్యూర్డు క్రెడిటర్ తనఖాలో / ఛార్జీలో ఉన్న దిగువ తెలిపిన స్థిరాస్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పూనూరు బ్రాంచ్ (సెక్యూర్డ్ క్రెడిటర్) అధీకృత అధికారిచే దిగువ ఋణగ్రహీతలు & హామీదారుల నుండి లాంఛనాత్మకంగా స్వాధీనం తీసుకొనబడినవి, వాటిని సెక్యూర్డు క్రెడిటర్ "ఎక్కడ ఉన్నది అలాగే" "ఏది ఉంటే అది & అక్కడ ఏది ఉన్నా అలాగే" పద్ధతిలో తేది.28.03.2023 న యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పూనూరు బ్రాంచ్‌కు చెల్లించవలసిన బకాయి సొమ్ము తేది.30.09.2022 నాటికి రూ.17,62,713.27 పై (అక్షరాల పదిహేడు లక్షల అరవై రెండు వేల ఏడు వందల పదమూడు రూపాయల ఇరవై ఏడు పైసలు మాత్రమే) + వడ్డీ & ఇతర ఖర్చులతో సహా సదరు మొత్తం
ఋణగ్రహీత(లు)/సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు):
1.మెస్సర్స్ శ్రీ వెంకట సాయి ట్రేడర్స్, ప్రొప్రయిటర్: శ్రీ కుంచాల వెంకటరావు, డి.నెం.2-14, సర్వే నెం.297/2సి, ఇంకొల్లు రోడ్డు, నూతలపాడు పంచాయితీ, పర్చూరు మండలం, ప్రకాశం జిల్లా.
2. శ్రీ కుంచాల వెంకటరావు, డి.నెం.2-14, సర్వే నెం. 297/2సి, ఇంకొల్లు రోడ్డు, నూతలపాడు పంచాయితీ, పర్చూరు మండలం, ప్రకాశం జిల్లా
3.శ్రీ తన్నీరు వెంకటరావు, తండ్రి: సుబ్బయ్య, డి.నెం.4-192, పూనూరు గ్రామం, యద్దనపూడి మండలం, ప్రకాశం జిల్లావార్ల నుండి రాబట్టుకొనుటకు ఇ-వేలం ద్వారా అమ్మకం చేయుటకు నిర్ణయించినారు.
వేలం తేది మరియు సమయం : 28-03-2023, మ॥. 03.00 గ॥ల నుండి సా॥.04.00 వరకు
రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ నియమాలు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు చూడండి
https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp మరియు "లాగిన్ మరియు రిజిస్ట్రేషన్ కొరకు బయర్ గైడ్" ను క్లిక్ చేయండి.
షెడ్యూలు ఆస్తి వివరములు
ప్రకాశం జిల్లా, పర్చూరు మండలం, నూతలపాడు పంచాయితీ, ఇంకొల్లు రోడ్డు, సర్వే నెం.297/2సి, ఖాతా నెం.2, డి.నెం.2-14 వద్ద 194.5 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలము నందు నిర్మించబడిన రెండు అంతస్తుల భవనం యావత్తు ఆస్తి శ్రీ కుంచాల వెంకటరావు గారికి చెందినది. హద్దులు : తూర్పు : ఎన్.ఎస్.పి.మైనర్ కెనాల్, పడమర : ఆర్ & బి రోడ్డు, దక్షిణం : కుంచాల ఏడుకొండలు గారి స్థలం ఉత్తరం : వల్లభరెడ్డి శ్రీనివాసరెడ్డి గారి స్థలం.
రిజర్వు ధర: రూ.20,18,000/- ధరావత్తు : రూ.2,01,800/-
బిడ్డర్లు అమ్మకమునకు సంబంధించిన నియమ నిబంధనల కొరకు మరియు ఇతర వివరాల కొరకు ఇ-వేలంలో పాల్గొనడానికి తమ బిడ్‌లు దాఖలు చేసేముందు వెబ్‌సైట్ www.unionbankofindia.co.in మరియు www.mstcecommerce.com (Common Landing platform for E-Auction of Bank Properties) చూడవలసినదిగా సూచించడమైనది. అధీకృత అధికారి వారి పరిజ్ఞానం మేరకు ఆస్తిపై ఎటువంటి ఎన్‌కంబరెన్స్‌లు లేవు. ఆసక్తి గల బిడ్డరు వేలం యొక్క పూర్తి వివరములు మరియు ఆస్తి తనిఖీ చేసుకొనేందుకు బ్రాంచ్ మేనేజర్ శ్రీ కె వెంకటరావు గారిని తేది.23.03.2023 న సంప్రదించవచ్చును. సంప్రదించవలసిన మొబైల్ నెం.9966226664(మొబైల్), ఇ-మెయిల్ : ubin0804517@unionbankofindia.bank
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) / రూల్ 9(1)ల ప్రకారం చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసుగా ప్రకటన పై లోనుకు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) రూల్ 9(1)ల క్రింద పైన తెలిపిన తేదీన వేలం అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.
ప్రదేశం : పూనూరు సం/-అధీకృత అధికారి,
తేది : 03.03.2023 యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పూనూరు బ్రాంచ్

Union Bank of India
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
కర్నూలు రోడ్డు బ్రాంచి, ఒంగోలు
E Mail : ubin0563030@unionbankofindia.bank

ఇ-వేలం అమ్మకం ప్రకటన (స్థిరాస్తి అమ్మకం కొరకు)
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ వేలం అమ్మకం నోటీసు
ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ సాధారణ ప్రజానీకానికి మరియు "ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)"లకు ప్రత్యేకంగా తెలుపునది ఏమనగా, సెక్యూర్డు క్రెడిటర్ తనఖాలో / ఛార్జీలో ఉన్న దిగువ తెలిపిన స్థిరాస్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కర్నూలు రోడ్డు బ్రాంచ్, ఒంగోలు (సెక్యూర్డ్ క్రెడిటర్) అధీకృత అధికారిచే దిగువ ఋణగ్రహీతలు & హామీదారుల నుండి భౌతికంగా స్వాధీనం తీసుకొనబడినవి, వాటిని సెక్యూర్డు క్రెడిటర్ "ఎక్కడ ఉన్నది అలాగే" "ఏది ఉంటే అది & అక్కడ ఏది ఉన్నా అలాగే" పద్ధతిలో తేది.28.03.2023 న యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కర్నూలు రోడ్డు బ్రాంచ్, ఒంగోలు కు చెల్లించవలసిన బకాయి సొమ్ము తేది.01.03.2023 నాటికి రూ.33,99,816.35 పై (అక్షరాల ముప్పై మూడు లక్షల తొంభై తొమ్మిది వేల ఎనిమిది వందల పదిహేను రూపాయల ముప్పై ఐదు పైసలు మాత్రమే) + వడ్డీ & ఇతర ఖర్చులతో సహా సదరు మొత్తం
ఋణగ్రహీత(లు)/సహ-పూచీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) :
1) మెస్సర్స్ సాయి ఎ ఎస్ ఆర్ ఫర్నీచర్ & హోమ్ నీడ్స్, ప్రొప్రయిటర్ : పట్టిగుంట బ్రహ్మానంద రెడ్డి, 15/296, ట్రంక్ రోడ్డు, మిరియాలపాలెం సెంటర్, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523001.
2) శ్రీ పట్టిగుంట బ్రహ్మానంద రెడ్డి, తండ్రి. అంజి రెడ్డి, డి.నెం.1-39-45, గాంధీ నగర్, వైకుంఠ పురం, చీరాల మున్సిపాలిటీ.
3) శ్రీ భవనం వెంకట్ రెడ్డి, తండ్రి. లక్ష్మణ రెడ్డి, సుబ్బారెడ్డి పాలెం, పూసపాడు, ఇంకొల్లు మండలం, ప్రకాశం జిల్లా వార్ల నుండి రాబట్టుకొనుటకు ఇ-వేలం ద్వారా అమ్మకం చేయుటకు నిర్ణయించినారు.
వేలం తేది మరియు సమయం : 28-03-2023, మ॥. 03.00 గ॥ల నుండి సా॥.04.00 వరకు
రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ నియమాలు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు చూడండి
https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp మరియు "లాగిన్ మరియు రిజిస్ట్రేషన్ కొరకు బయర్ గైడ్" ను క్లిక్ చేయండి.
షెడ్యూలు ఆస్తి వివరములు
ప్రకాశం జిల్లా (ప్రస్తుతం బాపట్ల జిల్లా), చీరాల మున్సిపాలిటీ వైకుంఠపురం, గాంధీ నగర్, టి.ఎస్.నెం.9/5, డోర్ నెం.1-36-45, సర్వే నెం.200/5 వద్ద గల 293.33 చ॥గ॥లు విస్తీర్ణంలోని భూమి & నివాసయోగ్యమైన ఇల్లు శ్రీ పట్టిగుంట బ్రహ్మానంద రెడ్డి, తండ్రి. అంజి రెడ్డి గారికి చెందినది. హద్దులు : తూర్పు : వి. చంద్ర & ఇతరుల ఆస్తి. పడమర : ఎమ్. వెంకట సుబ్బమ్మ & ఇతరుల ఆస్తి. ఉత్తరం : మున్సిపల్ బజార్, దక్షిణం : వి. రాములు & ఇతరుల ఆస్తి.
రిజర్వు ధర: రూ.16,24,000/- ధరావత్తు : రూ.1,62,400/-
బిడ్డర్లు అమ్మకమునకు సంబంధించిన నియమ నిబంధనల కొరకు మరియు ఇతర వివరాల కొరకు ఇ-వేలంలో పాల్గొనడానికి తమ బిడ్‌లు దాఖలు చేసేముందు వెబ్‌సైట్ www.unionbankofindia.co.in మరియు www.mstcecommerce.com (Common Landing platform for E-Auction of Bank Properties) చూడవలసినదిగా సూచించడమైనది. అధీకృత అధికారి వారి పరిజ్ఞానం మేరకు ఆస్తిపై ఎటువంటి ఎన్‌కంబరెన్స్‌లు లేవు. ఆసక్తి గల బిడ్డరు వేలం యొక్క పూర్తి వివరములు మరియు ఆస్తి తనిఖీ చేసుకొనేందుకు బ్రాంచ్ మేనేజర్ శ్రీమతి జి. హిమ బిందు గారిని తేది.23.03.2023 న సంప్రదించవచ్చును. సంప్రదించవలసిన మొబైల్ నెం.9000596715 (మొబైల్), ఇ-మెయిల్ : ubin0563030@unionbankofindia.bank
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) / రూల్ 9(1)ల ప్రకారం చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసు ఈ ప్రకటన పై లోనుకు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) రూల్ 9(1)ల క్రింద పైన తెలిపిన తేదీన వేలం అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.
ప్రదేశం : ఒంగోలు సం/-అధీకృత అధికారి,
తేది : 06.03.2023 యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కర్నూలు రోడ్డు బ్రాంచ్, ఒంగోలు